# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి: 18 సంచిక: 27 | సోమవారం, 14 అక్టోబర్ 2024 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com



MHR TV
www.MHRtv.com





# రాష్ట్ర సాధనకు అలయ్ బలయ్ స్ఫూర్తి

పొలిటికల్ జేఏసీ ఆవిర్భావానికి మూలమైంది

## సీఎం రేవంత్ రెడ్డి

- రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్నారని ప్రశంస
- సంప్రదాయాలను కాపాడుకుందామని పిలుపు
- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో గ్రాండ్‌గా అలయ్ బలయ్ వేడుకలు
- హాజరైన సీఎం, మంత్రులు, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కిషన్ రెడ్డి
- పండగ అంటే పూజలు మాత్రమే కాదు..
- కలిసి మెలిసి ఉండటం కూడా: వెంకయ్య నాయుడు
- తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉండాలి: దత్తాత్రేయ

**ప్రజాస్వరం, హైదరాబాద్:**

గత 19 ఏళ్ల నుంచి దసరా సందర్భంగా రాజకీయాలకు అతీతంగా దత్తాత్రేయ అలయ్ బలయ్‌ను నిర్వహిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అంతరించిపోతున్న సంస్కృతి సంప్రదాయాలను అలయ్ బలయ్ ద్వారా పునరుద్ధరించడానికి ఆయన ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రతిసారి నిర్వహించినట్టుగానే ఈసారి కూడా దసరా తర్వాతి రోజున హైదరాబాద్‌లోని

మిగతా 2లో..



ఎన్సీపీ నేత బాబా సిద్దిఖీ

# హత్య

## తామే చంపామని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటన

- నెల రోజులపాటు రెక్కీ నిర్వహించి చంపిన దుండగులు
- నటి శిల్పా శెట్టి కన్నీటి పర్యంతం
- రాష్ట్రంలో శాంతి భద్రతలు పతనం: రాహుల్ గాంధీ

04

# మొన్న పీఏసీ ఇప్పుడు చీఫ్ విప్



02

- ఇప్పటికే పీఏసీ మొదటి సమావేశంలో రగడ
- చీఫ్ విప్ పట్నంకు ఇవ్వడంతో మళ్లీ వార్
- మహేందర్ రెడ్డిని ఎలా నియమిస్తారన్న హరీశ్ రావు
- రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని మండిపాటు
- ప్రతిదీ రాజకీయమేనా? అంటూ శ్రీధర్ కౌంటర్
- రాజ్యాంగం ప్రకారమే నియామకాలు జరియని వెల్లడి



04

## మన్నె క్రిశాంక్‌కు నోటీసులు

- మూసీ కన్సల్టెన్సీ విషయంలో ఆరోపణలు
- లీగల్ నోటీసులు పంపిన మెయిన్‌హార్డ్ సంస్థ
- తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్
- ఆ సంస్థకు పాకిస్తాన్ రెడ్ వారెంట్
- నోటీసులు జారీ చేసింది నిజం కాదా అంటూ స్పందించిన క్రిశాంక్
- కాంట్రాక్టుపై పెట్టిన పోస్ట్‌లను తొలగించే ప్రసక్తేలేదని వెల్లడి

# మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా దత్తాత్రేయ చొరవ చూపాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్

నాయకుల భాషను ప్రజలు అసహ్యించుకుంటున్నరు: కిషన్ రెడ్డి



**ప్రజాస్వరం, హైదరాబాద్:**

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ, ప్రముఖులు పాల్గొన్నారు. రాజకీయ నాయకుల భాషపై ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నాయకులు

మిగతా 2లో..



## ఆయిల్ పామ్ సాగుకు తెలంగాణ అనువైన ప్రాంతం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

02



02

## కులగణనపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

- కేంద్ర మంత్రి బండి సంజయ్
- కేసీఆర్ నిర్వహించిన సర్వే రిపోర్టులు ఏమయ్యాయి
- మళ్లీ కులగణన దేనికి?
- కాంగ్రెస్ చేపడుతున్న కులగణన ఒక ఫేక్
- స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామని డ్రామాలు చేస్తున్నరు
- అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్



## భారత్ అంటే చిన్న చూపు

- కానీ, ఇప్పుడా పరిస్థితి లేదు
- ప్రపంచ చిత్ర పటంపై భారత్ ఔనిత్యం, గొప్పతనాన్ని చాటి చెప్పిన వ్యక్తి ప్రధాని మోదీ
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

02

# రాష్ట్ర అభివృద్ధి కోసం

## పార్టీలకతీతంగా ముందుకు పోవాలి

అలయ్ బలయ్ దేశంలోనే ఆకర్షణ పొందిన కార్యక్రమం

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

02



# కాంగ్రెస్ నేతలను రక్షిస్తున్న పెద్దన్న ఎవరు?

- మాజీ మంత్రి కేటీఆర్
- రాష్ట్రంలో మొన్న ఓ మంత్రి ఇంట్లో ఈడీ సోదాలు
- దీనిపై ఇప్పటికీ ఎవరూ నోరు మెదపడం లేదు
- వాల్మీకి కుంభకోణంపై కేసులేమీ జరగవా?



04



# భారత్ అంటేనే చిన్న చూపు

**ప్రజాస్వరం,హైదరాబాద్:**

గతంలో భారత్ అంటే చిన్న చూపు ఉండేదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాజాగా నాగోల్ జీఎస్ఐ ఇన్స్టిట్యూట్‌లో రూఫ్ టాప్ సోలార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్, భారత్ వంటి దేశాలను థర్డ్ వరల్డ్ దేశాల కింద చూసేవారని గుర్తుచేశారు. అమెరికా, రష్యా లాంటి దేశాల సహకారం లేకుండా సొంతంగా అభివృద్ధి కాలేవనే భావన ఉండేదన్నారు.ప్రపంచంలో ఏదైనా బ్యాంకులు సపోర్ట్ చేస్తే తప్ప ఈ దేశం అభివృద్ధి కాదేమోననే భావన ఉండేదని ఆవేదన వ్యక్తంచేశారు. 2014 ముందు పరిస్థితులు ఇలా ఉండేవని, కానీ ప్రధాని మోడీ పాలనలో కాదన్నారు. అతి తక్కువ కాలంలో తక్కువగా మాట్లాడి.. ప్రపంచంలోనే భారత్ ప్రతిష్టని, గొప్పతనాన్ని చాటి చెప్పిన వ్యక్తి ప్రధాని మోడీ అని కొనియాడారు. శాస్త్రవిజ్ఞాన ఫలాలు సమాజానికి అందించి.. ప్రపంచ చిత్ర పటంపై భారత్ ఔనిత్యం, గొప్పతనాన్ని చాటి చెప్పారని అన్నారు.

# రాష్ట్ర సాధనకు అలయ్ బలయ్ స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మీత్ సింగ్, మేఘాలయ గవర్నర్ విజయ్ శంకర్, రాజస్థాన్ గవర్నర్ హరిభౌ కిసన్ రావ్ బాగ్డేతో పాటు తదితరులు పాల్గొన్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలకు ఒకే వేదిక మీదికు తీసుకొచ్చే ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని హర్యానా గవర్నర్ దత్తాత్రేయ 19 ఏళ్లుగా దిగ్విజయంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిని నలు దిశలా వ్యాపించడానికి, ఉద్యమంలో రాష్ట్ర సాధన ఆలస్యం అయినప్పుడు పొలిటికల్ జేఏసీ ఏర్పాటుకు ఈ అలయ్ బలయ్ స్ఫూర్తిగా ఉపయోగపడిందని గుర్తు చేశారు.

**అలయ్ బలయ్ అంటే గుర్తుకు వచ్చేది దత్తాత్రేయ..**

ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయ పార్టీల వారీగా కార్యక్రమాలు జరిగేవన్న సీఎం, తెలంగాణ ఉద్యమ సాధనలో అన్ని వర్గాలను కార్యోన్ముఖులై అడుగు ముందుకు వేయడానికి అలయ్ బలయ్ కూడా ఓ కారణమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు అతి పెద్ద పండుగ దసరా అని, దసరా అంటే పాలపిట్ట, జమ్మి చెట్టు గుర్తుకు వస్తాయన్నారు. అలాగే, అలయ్ బలయ్ అంటే గుర్తుకు వచ్చేది బండారు దత్తాత్రేయ అని చెప్పారు. ఆయన వారసురాలిగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న బండారు విజయలక్ష్మికి అభినందనలు తెలియజేశారు. ఆమె దిగ్విజయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్న విశ్వాసం తనకు ఉందని చెప్పారు. తెలంగాణ సంప్రదాయాలు కాపాడుకోవడం మన బాధ్యత అని చెప్పేందుకు తమ ప్రభుత్వం, పార్టీ పెద్దలంతా అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్నామన్నారు. తామంతా ఒక్కటే




అన్న సందేశాన్ని అలయ్ బలయ్ ద్వారా నాయకులు ఇచ్చారని చెప్పారు. రాజకీయ పార్టీల నేతల మధ్య విమర్శలు సహజమే కానీ, ఇప్పుడు వాడుతున్న భాష మంచిది కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇకనైనా రాజకీయ నాయకుల్లో మార్పు రావాలని, విమర్శలు, ప్రతి విమర్శలు అందరూ మెచ్చే విగా ఉండాలని అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు మంచిది కాదని అన్నారు. అలయ్ బలయ్ లాంటి కార్యక్రమాలు ముమ్ముందు రోజుల్లోనూ దిగ్విజయంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**సీఎం రేవంత్ మాట నిలబెట్టుకున్నారు..**

అలయ్ బలయ్ కార్యక్రమానికి తప్పకుండా వస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారని హర్యానా గవర్నర్ దత్తాత్రేయ గుర్తు చేశారు. రేవంత్ ఆత్మ విశ్వాసంతో ఎదిగిన వ్యక్తి అని, జడ్పీటీసీ నుంచి సీఎం స్థాయికి ఎదిగారని కొనియాడారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలసి మెలసి అభివృద్ధి కోసం పరస్పరం పని చేయాలని ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా పరస్పరం సహకరించుకోవాలన్నారు. ఐకమత్యంతో ముందుకెళ్లాలని, దేశంలోనే తెలుగు రాష్ట్రాలను అగ్రభాగాన నిలపాలన్నారు. 2005లో రాజకీయాలకు సంబంధం లేకుండా, ప్రేమ, ఆప్యాయత, అనురాగాల కోసం అలయ్ బలయ్‌ను ప్రారంభించామన్నారు. ప్రేమ, ఆత్మీయత, ఐక్యతను చాటుకోవాలన్నదే అలయ్ బలయ్ లక్ష్యమని పేర్కొన్నారు. పలువురు గవర్నర్లు రావడంతో దేశమంతా నగరానికి వచ్చినట్టుగా అనిపించిందని చెప్పారు. ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత, తోటివారి ఆలోచనలను, భావాలను గౌరవించటం కూడా ఐక్యత కిందకే వస్తుందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య అన్నారు. అందరినీ ఒకే వేదిక మీద చూడటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ విభేదాలకు లిమిట్ ఉంటుందని, అది కేవలం సిద్ధాంతాల వరకే పరిమితమవ్వాలన్నారు. నేతలు వ్యక్తిగత దూషణలు చేస్తే కార్యకర్తలు కూడా అలాగే ప్రవర్తిస్తారని పేర్కొన్నారు. దీంతో సమాజానికి చెడు జరుగుతుందని, ఐక్యత, సమష్టి కోసం ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# కులగణనపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు




**ప్రజాస్వరం, హైదరాబాద్:**

కులగణనపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, ఇదంతా కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన అలయ్ బలయ్ కార్యక్రమానికి బండి సంజయ్ హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కులగణన విషయంలో కాంగ్రెస్ పార్టీపై సంచలన ఆరోపణలు చేశారు. కులగణన విషయంలో రాష్ట్రప్రభుత్వం ఆలోచన దుర్మార్గమైనదని, చిత్తశుద్ధితో చేసే ప్రయత్నం చేయట్లేదని, కేవలం స్థానిక సంస్థల ఎన్నికలను ఆలస్యంగా నిర్వహించేందుకు తప్పించుకునే దోరణిలో వ్యవహరిస్తుందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే జరిపిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మర్చిపోయిందా? కేసీఆర్ నిర్వహించిన సర్వే రిపోర్టులు ఏమయ్యాయని ప్రశ్నించారు.అటు ఆయన బయటపెట్టలేదని.. వీళ్లు కూడా బయటపెట్టట్లేదని వీరిద్దరి మధ్య ఉన్న చీకటి ఒప్పందమేమిటో చెప్పాలని నిలదీశారు. అప్పటి సర్వేతో ఏం లాభం చేకూరిందని, మళ్లీ ఈ రోజు కాంగ్రెస్ కులగణన పేరుతో 150 కోట్ల రూపాయలు కేటాయించి, 60 రోజుల సమయం ఇచ్చి సర్వే చేయిస్తుందన్నారు. మనుషుల కులాలు మారాయా లేక కుటుంబసభ్యులు ఏమైనా మారారా? దీనిలో ఉన్న ఉద్దేశం ఏంటో చెప్పాలని అన్నారు. కులగణన ఒక ఫేక్ అని, దానికి 150 కోట్లు కేటాయించడం కూడా ఫేక్ అని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై ఉన్న వ్యతిరేఖతను గుర్తించి ఇదంతా చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని ప్రజలు నిలదీస్తారని, రుణమాఫీ విషయంలో రైతులు సీరియస్ గా ఉన్నారని భయపడి కాంగ్రెస్ పార్టీ తప్పించుకునే దోరణిలో భాగంగానే కులగణన పేరుతో కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ఇదంతా కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనని, వారికి చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు బయటపెట్టాలని బీజేపీ తరుపున డిమాండ్ చేశారు.





# మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా దత్తాత్రేయ చొరవ చూపాలి

(మొదటి పేజీ తరువాయి

విమర్శించుకోవాలని, కానీ ప్రజలు అసహ్యించుకునేలా కాదన్నారు. నాయకులు మాట్లాడే తీరుతో పాటు భాషలోనూ మార్పు రావాలని ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ఘర్షణ పడొచ్చని, కానీ ఆ తర్వాత అంతా మర్చిపోయి ప్రజల శ్రేయస్సును కోరుకోవాలని సూచించారు. ప్రస్తుతం పార్టీలు విమర్శించుకుంటున్న తీరును చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.అయితే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రాజకీయాల్లో హుందాతనం వచ్చేలా పార్టీలన్నీ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. గడిచిన పదేళ్లుగా రాజకీయాలు భ్రష్టు పట్టిపోయాయని, ఒక పార్టీని చూసి మరో పార్టీ హద్దులు దాటి వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉన్నదన్నారు. విమర్శలూ రెచ్చగొట్టేలా ఉండకూడదని నొక్కి చెప్పారు. అలయ్ బలయ్ లాంటి వేదికలు రాజకీయాల్లో మార్పులు కోసం చొరవ చూపుతాయన్నారు. నేతల మధ్య సమన్వయం, రిలేషన్స్ ను పెంపొందిస్తాయన్నారు. ఇక తెలంగాణలో అలయ్ బలయ్ కార్యక్రమం ఆనవాయితీగా వస్తోందని, ఇది మంచి సాంప్రదాయమన్నారు. అన్ని రాజకీయ పార్టీలను ఒక వేదికపైకి తీసుకురావడం సంతోషకరమన్నారు. దసర తర్వాత ఇలాంటి ప్రోగ్రామ్ సాంస్కృతి, సాంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. దత్తన్న నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో చరిత్రలో నిలిచిపోవాలని కోరుకున్నారు. భవిష్యత్ లోనూ అలయ్ బలయ్ దిగ్విజయంగా కొనసాగాలని కోరుకున్నారు. కొందరు మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, అలాంటి వారికి స్వీయ నియంత్రణ ఉండాలని బీజేపీ నాయకులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణలో మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా మాట్లాడేలా దత్తాత్రేయ చొరవ చూపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా ముందుకు పోవాలి

**ప్రజాస్వరం, హైదరాబాద్::**

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన అలయ్ బలయ్ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా.. కుల మతాలకు అతీతంగా జరిపే ఈ అలయ్ బలయ్ కార్యక్రమం రాష్ట్రంలోనే గాక దేశంలోనే ఆకర్షణ పొందిన కార్యక్రమమని అన్నారు. దసరా తర్వాత అందరినీ కలుసుకుని శుభాకాంక్షలు తెలిపే అవకాశాన్ని దత్తాత్రేయ గత 18 ఏళ్లుగా కల్పిస్తున్నారని తెలిపారు. ఎన్నికల వరకే పార్టీలు ఉండాలని ఎన్నికల తర్వాత మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునేందుకు, మన సాంప్రదాయాలను కాపాడుకునేందుకు అందరూ కలిసి ముందుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు.దత్తాత్రేయతో 1980 నుంచి స్నేహం ఉందని, కిషన్ రెడ్డితో 1990 నుంచి పరిచయం ఉందని, మిత్రుత్వంలో పార్టీలు, ప్రాంతాలు అడ్డురావని, స్నేహం పార్టీలు, ప్రాంతాలు, కులమతాలకు అతీతంగా ఉండాలని, దాని వల్లే సమాజం ముందుకు పోతుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీలకతీతంగా కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. పరస్పరం సహకారం అందించుకుంటూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరుకునే వ్యక్తుల్లో తాను ఒకడినని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఎన్నో పార్టీలు ఉన్నాయని, ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా అందరూ కలిసి ముందుకు పోవాలని కోరుకున్నారు. అలయ్ బలయ్ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుందని, దత్తాత్రేయ తర్వాత వారి కూతురు విజయవంతంగా నడిపిస్తున్నారని, ఈ కార్యక్రమం ఎల్లప్పుడూ కొనసాగాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# సీఎం రేవంత్ నిశ్శబ్ధ విప్లవ నాయకుడు

**ప్రజాస్వరం, హైదరాబాద్:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిశ్శబ్ధ విప్లవ నాయకుడని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. తమిళనాడులో కరుణానిధి, జయలలితను విప్లవ నాయకులు అంటారని, తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డినీ అలానే పిలవాలని ఎంపీ చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి పగలు, రాత్రి తేడా లేకుండా కష్టపడుతున్నారని మల్లు రవి అన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."మూసీ విషయంలో ప్రతిపక్షాల దగ్గర పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. ప్రక్షాళన, ప్రత్యామ్నాయం లేకుండా మూసీ సుందరీకరణ సాధ్యం కాదనే విషయం మాకూ తెలుసు. బీఆర్ఎస్ నాయకులు రూ.7లక్షల కోట్లు అప్పు తెచ్చి తెలంగాణకు ఏమి చేశారో చెప్పాలి. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారు. యువకుల కోసం స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీని తీసుకొచ్చారు. రాజ్యాంగ విలువల్ని కాపాడింది సీఎం రేవంత్ రెడ్డి అయితే రాజ్యాంగ హక్కులను కాలరాయాలని చూసేది బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు. మూసీ ప్రక్షాళన, హైడ్రా వల్ల ప్రజలకు తాత్కాలికంగా ఇబ్బందులు ఉంటాయి. కానీ వాటి వల్ల హైదరాబాద్‌లో లక్షల మందికి లాభం జరుగుతుంది. బీఆర్ఎస్ హయాంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయింది.

**5 వేల పాఠశాలలు మూతపడ్డాయి**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 5 వేల పాఠశాలలు మూతపడ్డాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్రంలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విద్యా బోధన, భోజన వసతులతో గురుకులాలు నిర్మించబోతుంది. ఒక్కో పాఠశాల నిర్మాణానికి రూ.150



కోట్లు ఖర్చు చేస్తున్నాం. 2,500 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, ఈబీసీ విద్యార్థులందరికీ ఒకే చోట విద్య అందించబోతున్నాం. యంగ్ ఇండియా గురుకులాలతో సమాజంలో సమూలమైన మార్పు వస్తుంది. అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. వేల కోట్లతో కట్టిన సచివాలయం, ప్రజాభవన్ ఎవరికి ఉపయోగపడుతున్నాయి?. గత పాలకులకు సౌకర్యాల కోసం ప్రజాధనాన్ని వృథా చేశారు" అని అన్నారు.

**మురికి కూపాలుగా మార్చారు..**

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రీతమ్ అన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య అందిస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల చెవులలో పువ్వులు పెట్టిందని ఆయన మండిపడ్డారు. గత పాలకులు విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం చేశారని ప్రీతమ్ ఆరోపించారు. విద్యా శాఖకు రూ.21,292 కోట్ల బడ్జెట్ కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిందని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు స్వాతిస్తున్నారని అన్నారు. గత పదేళ్లపాటు స్కూల్స్, హాస్టళ్లలో కనీస వస్తువులు అందించకుండా వాటిని మురికి కూపాలుగా మర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిది నెలల్లో ఆ మురికి కూపాలను కాంగ్రెస్ ప్రభుత్వం కడిగేసిందని ఆయన చెప్పారు. ప్రైవేటు యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రీతమ్ చెప్పారు.

**బీఆర్ఎస్‌ది పాశవిక పాలన..**

తెలంగాణలో గత పదేళ్లపాటు ఆటవిక, పాశవిక పాలన కొనసాగిందని బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో ఆగిపోయిన అభివృద్ధికి, నిర్లక్ష్య ధోరణికి సీఎం రేవంత్ రెడ్డి చరమగీతం పాడుతున్నారని ఆయన అన్నారు. ఉన్నత కుటుంబాలతో సమానంగా పేద విద్యార్థులకు విద్య అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా గురుకులాల స్థాపన జరుగుతోందని చెప్పారు. అంతర్జాతీయంగా ప్రమాణాలతో కూడిన విద్యను పేద విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని శ్రీకాంత్ గౌడ్ కొనియాడారు. విద్యా, వైద్య రంగాలు గత ప్రభుత్వంలో నిర్వీర్యం అయ్యాయని ఆయన ధ్వజమెత్తారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రతి నియోజకవర్గంలోనూ గురుకులాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని నూతి శ్రీకాంత్ గౌడ్ చెప్పారు.

# ఆయిల్ పామ్ సాగుకు తెలంగాణ అనువైన ప్రాంతం



**ప్రజాస్వరం అశ్వరావుపేట:**

తెలంగాణ ప్రాంతం ఆయిల్ పామ్ సాగుకు అనువైన ప్రాంతమని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇకపై ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పామాయిల్ సాగు, విస్తరణ పెరుగుతుందని ఆయన చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో వ్యవసాయానికి పెద్దపీట వేసినట్లు మంత్రి చెప్పారు. తెలంగాణ రైతులు సంతోషంగా ఉండేలా కాంగ్రెస్ పాలన సాగుతోందని, వారికి రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నామని పొంగులేటి చెప్పారు. అశ్వరావుపేటలో ఆయిల్ పామ్ రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు సాగు, విస్తరణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. "ఆయిల్ పామ్ సాగుకు పుట్టినిల్లు అశ్వరావుపేట. మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ చేతుల మీదుగా జిల్లాలో తొలి ఆయిల్ పామ్ మొక్క నాటారు. గత ప్రభుత్వంలో నాకున్న అవకాశంతో అశ్వరావుపేటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మించాను. తెలంగాణలో ఈ పంట సాగుకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి. వంట నూనెలపై దిగుమతి సుంకం పెంచాలని ఢిల్లీ వెళ్లి విజ్ఞప్తి చేశాం. ఈ మేరకు ఇంపోర్ట్ ట్యాక్స్ పెరగటం వల్ల పామాయిల్ గెలల ధర పెరిగింది. రానున్న రోజుల్లో గెలలు ధర టన్ను రూ.20వేలకు పైగా పెరుగుతుంది" అని చెప్పారు.

# మొన్న పీఏసీ ఇప్పుడు చీఫ్ విప్

**ప్రజాస్వరం, హైదరాబాద్:**

మొన్నటి వరకు పీఏసీ చైర్మన్ పదవిపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య అగ్గి రాజేసింది. చైర్మన్ ఎంపిక అప్రజాస్వామికంగా జరిగిందని ఆరోపించిన బీఆర్ఎస్‌సభ్యులు అరికెపూడి గాంధీ అధ్యక్షతన మొదలైన సమావేశాన్ని కూడా బహిష్కరించారు. పీఏసీ చైర్మన్ పదవిని అరికెపూడి గాంధీకి ఇచ్చి జరగాల్సినంత రచ్చ జరిగేలా చేసిన కాంగ్రెస్.. మండలిలో చీఫ్ విప్ పదవిని పట్నం మహేందర్ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పుడు పనులు బయటపెట్టి అసెంబ్లీకి నివేదిస్తామనే పదవి దక్కకుండా చేశారని మండిపడ్డారు. సభ్యుల తీరును తప్పుపట్టిన కాంగ్రెస్ నేతలు పదేళ్లలో బీఆర్ఎస్‌ప్రభుత్వ విధ్వంసాలు బయటకు వస్తాయనే పీఏసీ చైర్మన్ పదవిపై గులాబీ నేతలు నానా యాగీ చేస్తున్నారని విమర్శించారు. మండలిలో చీఫ్ విప్ పదవి ఇవ్వడంతో మళ్లీ రెండు పార్టీల నేతలు విమర్శలు తవునిచ్చింది.


**ఆ పిటిషన్‌కు మరింత బలం చేకూర్చింది: హరీశ్ రావు**

శాసనమండలి చీఫ్ విప్‌గా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని నియమించడం రాజ్యాంగ విరుద్ధమని హరీశ్‌రావు అన్నారు. మహేందర్ రెడ్డిని ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని చెప్పేందుకు ఇదొక ఉదాహరణ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇచ్చారని, ఆయనపై చైర్మన్ వద్ద ఇప్పటికే అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉంది హరీశ్‌రావు ప్రశ్నించారు. చైర్మన్ ఇచ్చిన బులెటిన్(మండలి చీఫ్ విప్‌గా నియమించడం) అనర్హత పిటిషన్‌కు మరింత బలం చేకూర్చిందన్నారు. దీన్ని కూడా అనర్హత పిటిషన్‌లో సాక్ష్యంగా చేరుస్తామని, ఎమ్మెల్సీ హోదాలోనే పంద్రాగస్టున మహేందర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారని గుర్తు చేశారు. మార్చి 15 నుంచే ప్రభుత్వ చీఫ్ విప్ అని బులెటిన్ ఇచ్చారన్నారు. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాస్తామని చెప్పారు. రాష్ట్ర గవర్నర్‌తో పాటు డీవోపీటీకి కూడా లేఖ రాస్తామన్నారు. గవర్నర్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వ్యవస్థలను ఉపయోగించడం కరెక్ట్ కాదు: మంత్రి శ్రీధర్ బాబు**

ప్రతి దాన్ని రాజకీయం చేయటం హరీశ్ రావుకు అలవాటుగా మారిందని మంత్రి శ్రీధర్ బాబు మండి





పడ్డారు. ఆయన వ్యవస్థలను కూడా రాజకీయాల్లోకి లాగుతున్నారని ఫైరయ్యారు. రాజ్యాంగానికి లోబడే పట్నం మహేందర్ రెడ్డిని మండలి చీఫ్ విప్‌గా నియమించినట్టు స్పష్టం చేశారు. హరీశ్ రావు శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో ఎలా చేర్చుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో హరీశ్ రావుకు రాజ్యాంగం గుర్తుకు రాలేదా అని నిలదీశారు. పీఏసీ చైర్మన్ పదవిని సంప్రదాయం ప్రకారం ప్రతిపక్షానికే ఇచ్చామని, ఎమ్మెల్యేల అనర్హత వేటు అంశం కోర్టు పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఏ నియామకం జరిగినా రాజ్యాంగ బద్ధంగానే ఉంటుందన్నారు. రాజకీయంగా ఏదైనా బురదజల్లే కార్యక్రమం చేయాలంటే వ్యవస్థలను ఉపయోగించడం కరెక్ట్ కాదని మండిపడ్డారు. తమ ప్రభుత్వంలో ఎక్కడా రాజ్యాంగ ఉల్లంఘన జరగడం లేదని స్పష్టం చేశారు. పీఏసీ చైర్మన్, చీఫ్ విప్ నియామకాలు రాజ్యాంగం ప్రకారమే జరిగాయని చెప్పారు.

ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక

# మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

3 | www.prajaswaramdaily.com | సోమవారం 14 అక్టోబర్ 2024

## ప్రజలు సుభిక్షంగా ఉండాలి

కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



**తొగుట/ దౌల్తాబాద్, అక్టోబర్ 13(ప్రజా స్వరం) :**

దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డిని దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. తొగుట మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కలసి జమ్మి ఇచ్చి ఆలింగనం చేస్కొని శుభాకాంక్షలు తెలిపారు నాయకులు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సుఖశాంతులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగ ఉండాలన్నారు. జన సంక్షేమానికి ప్రజా ప్రభుత్వ సంకల్పం విజయపథాన సాగి విశ్వ వేదిక పై తెలంగాణ సగర్వంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలపురం కనకయ్య యాదవ్, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు పడాల రాములు, రాయపోల్ మండల అధ్యక్షుడు తప్పెట సుధాకర్, దౌల్తాబాద్ ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, సీనియర్ నాయకులు కిష్టారెడ్డి, మల్లేష్ యాదవ్ (పిఎంపి) తదితరులు ఉన్నారు.

# ఘనంగా దసరా







**మెదక్, అక్టోబర్ 13 (ప్రజా స్వరం) :**

రాక్షస సంహారం చేసి విజయం సాధించి నందుకు చిహ్నంగా విజయదశమి పండగ జరుపుకుంటమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తెలిపారు. శనివారం మెదక్ మున్సిపల్, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రం స్థానిక జూనియర్ బాలుర కళాశాలలో దసరా పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని అన్నారు. ప్రజలు వారి నిత్యజీవితంలో అందరి పనులలో విజయం కల్గాలని కోరారు. రాక్షస సంహారం చేసిన విజయం సాధించినందుకు చిహ్నంగా విజయదశమి పండగ ను చేసుకోవడం జరుగుతుందనీ అన్నారు. అందరికి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైదానంలో ఏర్పాటు చేసిన రావణాసురుడి ప్రతిమ ను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కాల్చడం జరిగిందీ. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్ర పాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, కౌన్సిలర్స్ లక్ష్మీ నారాయణ గౌడ్, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, బొద్దుల రుక్మిణి కృష్ణ, శమీ, కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్, బొజ్జ పవన్, జీవన్ రావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేక్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆయుధపూజ



**చిన్నశంకరంపేట, అక్టోబర్ 13, (ప్రజాస్వరం) :**

చిన్న శంకరంపేట మండల పరిధిలోని చందంపేట గ్రామంలో రాష్ట్రీయ స్వయంసేవ సంఘం ఆధ్వర్యంలో కాషాయ ధ్వజం ఆవిష్కరణ, ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100వ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్ ఆముదం వెంకటేశం ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచ్ పరివర్తన పేరుతో గ్రామాల్లో సమాజాన్ని రక్షించడం కోసం స్వయం సేవక్‌గా వాతావరణ కాలుష్యాన్ని నివారించడం కోసం గ్రామ వికాసం కోసం గ్రామ స్వరాజ్యం కోసం పౌర విధులు నిర్వహించడం కోసం వన మహోత్సవం రక్షించడం కోసం దేశం రక్షించుకోవడానికి సమాజంలో స్వయంసేవక్ భాగం పంచుకోవాలని స్వయంసేవక్ గుణగణాలు పెంచుకోవాలన్నారు. దేశంలో 150 శాఖలు నడుస్తున్నాయని 153 వేల శివ కేంద్రాలు ఒక కోటి 50 లక్షల మంది స్వయం సేవకులు ఉన్నారని వ్యక్తి నిర్మాణం అనేది రాష్ట్రీయ స్వయంసేవతో సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో రామానుజపురం ప్రభాకర్, సంజీవ్‌గౌడ్, నాయిని ప్రవీణ్‌కుమార్, దుర్గం నవీన్‌గౌడ్, కుమ్మరి రాము, దుర్గం స్వామిగౌడ్, పుట్ట సాయిబాబా, స్వామి, శ్రీనివాస్, షేరు స్వామి, నర్సింహులు, రాజు మహేష్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ శ్రీనుకు ఘననివాళి

**దౌల్తాబాద్, అక్టోబర్ 13 (ప్రజాస్వరం) :**

సీనియర్ జర్నలిస్ట్ కొలుపుల శ్రీనివాస్ మృతి చెందడం సమాజానికి తీరని లోటును అని సీనియర్ జర్నలిస్ట్ శంభు లింగం, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. ఆదివారం సీనియర్ జర్నలిస్ట్ కొలుపుల శ్రీనివాస్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు కొలుపుల శ్రీనివాస్ రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం సమాజానికి తీరని లోటన్నారు. 20 సంవత్సరాలుగా జర్నలిస్టుగా వివిధ పత్రికలో పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేశాడన్నారు. ప్రజా సమస్యలపై మావోయిస్టు ఉద్యమకారులు, ప్రజా సంఘాలు ఉద్యమకారులతో కలిసి పనిచేశాడన్నారు. పోలీస్ నిర్బంధాల కాలంలో కూడా రాజ్యానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి వార్తలు రాస్తూ జర్నలిస్టులంటే ప్రజల పక్షమే అని నిరూపించాడన్నారు. మారుమూల దొమ్మట గ్రామంలో జన్మించిన తన ప్రాంతంలో దళిత బహుజనుల ప్రజలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ దళిత ఉద్యమాలకు బాసటగా నిలిచాడన్నారు. దొమ్మాటలు దొర భూస్వాములకు ఎదురు తిరిగి ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా ఉద్యమాల నిర్మించడంలో కీలక భూమిక పోషించారన్నారు. అలాంటి నికార్సైనా జర్నలిస్టు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం బాధాకరమని, ఈ సమాజానికి శ్రీనివాస్ సేవలు కోల్పోవడం విషాదకరమన్నారు.

## నేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పర్యటన



**దుబ్బాక/దౌల్తాబాద్, అక్టోబర్ 13(ప్రజా స్వరం):**

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి నేడు నియోజకవర్గంలోని పలు మండలాల్లో పర్యటించనున్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించునున్నారు. దుబ్బాక మండలంలోని అప్పనపల్లి, మిరుదొడ్డి మండలంలోని ధర్మారం, తొగుట మండల కేంద్రం, దౌల్తాబాద్, గోవిందాపూర్, రాయపోల్ మండలాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

## దుర్గామాత ఆశీస్సులు ఉండాలి

### దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



**దౌల్తాబాద్ అక్టోబర్ 13(ప్రజాస్వరం) :**

దుర్గామాత కృప, ఆశీర్వాదంతో దుబ్బాక నియోజకవర్గం ప్రజలందరూ పాడి పంటలతో సంతోషంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో దసరా పర్వదినాన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలంలోని తిమ్మక్‌పల్లి గ్రామంలోని దేవి నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గాదేవి దీవెనలు తిమ్మక్‌పల్లి గ్రామ ప్రజలతో పాటు దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని, ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నానన్నారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేకంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మాజీ జెడ్పీటీసీ లింగంపల్లి యాదగిరి, నాయకులు ఇప్ప దయాకర్, విష్ణువర్ధన్ రెడ్డి, జగపతిరెడ్డి, చిన్న స్వామి, రాజు, ఫలేంద్రం, కనకారెడ్డి, ధనియాకర్, ప్రభాకర్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి కబడ్డీ పోటీలు



**చిన్న శంకరంపేట, అక్టోబర్ 13 (ప్రజా-స్వరం) :**

చిన్న శంకరంపేట మండలంలోని కొరివిపల్లి తండాలో ఈనెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు సేవాలాల్ యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు మూడు రోజుల పాటు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 15 జట్లు పాల్గొన్నాయి. మొదటి బహుమతి దరిపల్లి జట్టు గెలుచుకోవడంతో వారికి 6000 రూపాయలు నగదుతో పాటు ట్రోఫీ అందజేశారు. అదే విధంగా గవలపల్లి తాండ రెండో బహుమతి గెలుపొందడంతో ఆ జట్టుకు మూడు వేల రూపాయల నగదుతో పాటు ట్రోఫీ అందజేశారు. మూడు రోజుల పాటు నిర్వహించిన పోటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్నేహభావంతో క్రీడలు ముగియడంతో క్రీడాకారులను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు, చిన్న శంకరంపేట మాజీ సర్పంచ్ రాజ్‌రెడ్డి, కొరివిపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లారావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు లాలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడా నిర్వాహకులు వినోద్, ప్రవీణ్, శివ, సందీప్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి దుర్గమ్మ

**దౌల్తాబాద్, అక్టోబర్ 13(ప్రజాస్వరం) :**

నవరాత్రి పురస్కరించుకొని మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని వెంకటేశ్వర దేవాలయం ఆవరణలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నవదుర్గ విగ్రహాన్ని భక్తులు ఏర్పాటు చేసుకొని తొమ్మిది రోజులుగా అమ్మవారికి పూజలను నిర్వహించిన కమిటీ నిర్వాహకులు ఆదివారం అమ్మవారి విగ్రహాన్ని దౌల్తాబాద్ పట్టణంలో ప్రధాన వీధులలో ఊరేగింపును నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి స్ఫూర్తిగా దుర్గామాత స్ఫూర్తితో ధైర్యంగా ముందుగా సాగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయుధ పూజలు, ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అందరు జీవితంలో సహనం, ఐక్యత, శాంతిభద్రతలు, సంతోషం వర్ధిల్లాలని కోరుకున్నారు.

## ఘనంగా విజయదశమి సంబరాలు







**దౌల్తాబాద్, అక్టోబర్13 (ప్రజా-స్వరం) :**

దౌల్తాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రజలు దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం విజయదశమి సందర్భంగా గ్రామాల్లో గ్రామ పంచాయతీల వద్ద గ్రామ పెద్దలు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయుధ పూజలు, ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం గ్రామాల్లో పాలపిట్టని చూడడానికి డప్పు వాయిద్యాలతో తండోపతండాలుగా ప్రజలందరూ కొత్త బట్టలు ధరించి పంట పొలాల వైపు వెళ్లారు. అలాగే జమ్మి చెట్టు దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుంచి గ్రామాల్లోని దేవాలయాలకు వెళ్లిన తర్వాత పిల్లలు, పెద్దలు, మహిళలు తేడా లేకుండా అందరూ జమ్మి ఆకు ఇచ్చిపుచ్చుకుంటూ అలాయి బలాయి తీసుకుంటూ ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అందరు జీవితంలో సహనం, ఐక్యత, శాంతిభద్రతలు, సంతోషం వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ పండుగను ప్రజలంతా సుఖసంతోషాలతో ఆనందోత్సాహాలతో ఉత్సాహంగా జరుపుకున్నారు.



# ఫోర్త్ సిటీపై బీజేపీ ఫోకస్

**ప్రజాస్వరం, హైదరాబాద్:**

బీజేపీ ఎంపీలతో కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి భేటీ అయ్యారు. అలయ్ బలయ్ అనంతరం దిల్ ఖుషా గెస్ట్ హౌస్‌లో ఆదివారం వారు సమావేశమయ్యారు. తొలుత హర్యానా, జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఇన్ చార్జీగా వ్యవహరించిన జమ్మూ కశ్మీర్‌లో బీజేపీకి మంచి ఫలితాలు రావడంపై వారు హర్షం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ఎంపీలు కిషన్ రెడ్డిని అభినందించారు. శాలువాతో సన్మానించారు.ఇదిలా ఉండగా రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చ కొనసాగిందని తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రస్తావించినట్లు సమాచారం. హైడ్రా, మూసీ ప్రక్షాళన, ఫోర్త్ సిటీ వంటి అంశాలపై చర్చ జరిగినట్లు తెలిసింది. హైడ్రా, మూసీపై ప్రభుత్వం త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని చెప్పడంతో తాము ఏ అంశాలను లేవనెత్తాలనే వాటిపై చర్చ జరిగినట్లు తెలిసింది. ఇతర ఎంపీల నుంచి పలు సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ప్రధానంగా ఫోర్త్ సిటీ అంశాన్ని లేవనెత్తాలని బీజేపీ ఎంపీలు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఫార్మా డెవలప్ కోసం తీసుకున్న భూములను ఫోర్త్ సిటీ కోసం వినియోగించడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని డిసైడ్ అయినట్లు తెలిసింది. దీనిపై ఉధృతంగా పోరాడాలని, ఫోర్త్ సిటీ కోసమే అయితే ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేయాలని బీజేపీ ఎంపీలు నిర్ణయించినట్లు సమాచారం. ఈ మీటింగులో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఇతర నేతలు హాజరయ్యారు.



# కొనగాల మహేష్ కు సన్మానం

**గన్నేరువరం ప్రతినిధి, ప్రజాస్వరం:**

గన్నేరువరం మండల కేంద్రంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం సభ్యుడు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొనగల మహేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో పురంశెట్టి బాలయ్య,జంగిటి ప్రకాష్, గాదే వెంకన్న, దానబోయిన రాజకుమార్, పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ నేతలను రక్షిస్తున్న

# పెద్దన్న ఎవరు?

**ప్రజాస్వరం, హైదరాబాద్:**



రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులపై ఈడీ దాడులు జరుగుతున్నా ఎవరూ నోరు మెదపడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ నాయకులను ఈడీ నుంచి రక్షిస్తున్న పెద్దన్న ఎవరని నిలదీశారు. ఫిక్షన్ కంటే వాస్తవం వింతగా ఉంటుందని అంటుంటారని, రాష్ట్రంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు చూస్తుంటే దాన్ని నమ్మక తప్పడం లేదని అన్నారు. అందుకు సంబంధించిన రెండు ఘటనలను ట్విట్టర్(ఎక్స్) ద్వారా వివరించారు. తెలంగాణలో ఒక సంపన్నమైన కాంగ్రెస్ మంత్రి నివాసంలో రెండు వారాల కిందట ఈడీ దాడి చేసిందని తెలిపారు. ఆ దాడిలో వందల కోట్ల నగదు దొరికిందని మీడియాలో కథనాలు వస్తున్నాయని అన్నారు. అయితే ఇప్పటికీ కాంగ్రెస్ గానీ.. బీజేపీ నుంచి గానీ.. ఈడీ నుంచి గానీ దీనిపై నోరు మెదపలేదని పేర్కొన్నారు. కర్ణాటకలో జరిగిన వాల్మీకి కుంభకోణం ద్వారా వచ్చిన 40 కోట్ల అక్రమ ధనాన్ని పార్లమెంటు ఎన్నికల సమయంలో తెలంగాణలో కాంగ్రెస్ ఉపయోగించిందని ఈడీ వెల్లడించిందని కేటీఆర్ గుర్తుచేశారు. అయితే ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టులు ఏమీ జరగలేదని తెలిపారు. వీటన్నింటి బట్టి ఈడీ నుంచి తెలంగాణలో కాంగ్రెస్ నాయకులను రక్షిస్తున్న పెద్ద అన్న ఎవరై ఉంటారని ప్రశ్నించారు.

**కలుషిత నీరు తాగి ఇద్దరు మృతి.. ప్రభుత్వ వైఫల్యమే**

కలుషిత తాగునీరు తాగి సంగారెడ్డి జిల్లాలో ఇద్దరు మరణించిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతపై మండిపడ్డారు. తెలంగాణ అంతటా తాగునీరు సరఫరా చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మిషన్ భగీరథ ప్రాజెక్టు పూర్తి చేసిందని తెలిపారు. కృష్ణా, గోదావరి నదీ జలాలను శుద్ధి చేసి రాష్ట్రమంతటా తాగు నీరు ఇచ్చే ఈ ప్రాజెక్టును కూడా రేవంత్ సర్కార్ సరిగ్గా నిర్వహించలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజీవన్‌రావుపేటలో కలుషిత నీటి సరఫరా వల్ల జరిగిన మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, చికిత్స పొందుతున్నవారికి తగిన సాయం అందించాలని డిమాండ్ చేశారు.

# ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్య



**ప్రజాస్వరం, నేషనల్ బ్యూరో :**

ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) సీనియర్ నేత, సల్మాన్‌ఖాన్ స్నేహితుడు బాబా సిద్ధిఖీ హత్యకు గురయ్యారు. ఈ కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన కర్నైల్ సింగ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధర్మరాజ్ కశ్యప్ అనే ఇద్దరు నిందితులు తాము లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందినవారమని పేర్కొన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. బాంద్రా ఈస్ట్‌లోని షూటింగ్ స్పాట్‌లో వీరు దాదాపు నెల రోజులపాటు రెక్కీ నిర్వహించినట్లు చెప్పారని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే.. సిద్దిఖీని చంపింది తామేనని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటన చేసింది. కాగా ఈ ఏడాది ఏప్రిల్‌లో బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్‌ఖాన్ ఇంటి వద్ద గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కాల్పులకు పాల్పడింది. గత కొంతకాలంగా సల్మాన్‌ను టార్గెట్ చేసిన బిష్ణోయ్ గ్యాంగ్.. అతడి స్నేహితుడైన బాబా సిద్ధిఖీని హత్య చేయడంతో పలు అనుమానాలకు దారి తీస్తోంది. అయితే.. బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి సిద్ధిఖీకి ఎటువంటి బెదిరింపులు రాలేదని పోలీసులు పేర్కొన్నారు. ఇతర కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. శనివారం సాయంత్రం ముంబయిలోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉండగా.. బాబా సిద్ధిఖీపై ముగ్గురు దుండగులు మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. వెంటనే ఆయన్ను లీలావతి ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. చాలా కాలం పాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్న సిద్ధిఖీ కొన్ని నెలల కిందట ఎన్సీపీలో చేరారు. బాబా సిద్ధిఖీకి ప్రాణహాని ఉందని అతడి సన్నిహితులు పేర్కొనడంతో 15 రోజుల క్రితమే ఆయనకు 'వై' కేటగిరీ భద్రత కల్పించినట్లు పోలీసులు పేర్కొన్నారు. భద్రత ఉన్న రాజకీయ నాయకుడికే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రతిపక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**నటి శిల్పా శెట్టి కన్నీటి పర్యంతం**

ఆయనకు నివాళి అర్పించేందుకు రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి చేరుకున్నారు. సినీ నటి శిల్పా శెట్టి, ఆమె భర్త రాజ్ కుంద్రా నివాళులు అర్పించారు. ఆసుపత్రి నుంచి బయటకు రాగానే శిల్పా శెట్టి తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు.

**రాష్ట్రంలో శాంతి భద్రతలు పతనం: రాహుల్ గాంధీ**

ఎన్సీపీ నేత సిద్ధిఖీ హత్య ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. 'ఈ హత్య చాలా బాధాకరమైన విషయం. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు మద్దతుగా ఉంటాం. ఈ ఘటన చూస్తుంటే మహారాష్ట్రలో శాంతిభద్రతలు పూర్తిగా పతనమయ్యాయని స్పష్టమవుతోంది. దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలి' అని సోషల్ మీడియా వేదికగా స్పందించారు.

# మన్నె క్రిశాంక్‌కు నోటీసులు

**ప్రజాస్వరం, హైదరాబాద్:**



మూసీ సుందరీకరణపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్షాలకు మధ్య వార్ నడుస్తోంది. ఈ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ పార్టీ కుంభకోణానికి తెరతీసిందని బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. ఈ ఇష్యూపై బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ఆరోపణలు చేసి చిక్కుల్లో పడ్డారు. మూసీ ప్రాజెక్టు కన్సల్టెన్సీ విషయంలో ఆరోపణల నేపథ్యంలో ఆయనకు నోటీసులు అందాయి. తమపై నిరాధార ఆరోపణలు చేశారంటూ మన్నె క్రిశాంక్‌కు సింగపూర్‌కు చెందిన మెయిన్‌హర్ట్ సంస్థ లీగల్ నోటీసులు పంపింది. దురుద్దేశంతో తమ కంపెనీ ప్రతిష్ట దెబ్బతినేలా ఆరోపణలు చేశారని ఆ సంస్థ పేర్కొంది. క్రిశాంక్ తన వ్యాఖ్యలను 24 గంటల్లోపు ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని, ఎక్స్ (ట్విట్టర్)లో పెట్టిన పోస్టులను తొలగించాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో సివిల్, క్రిమినల్ పరంగా న్యాయపరమైన చర్యలను ఎదుర్కొవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

**నోటీసులకు, పోలీసు కేసులకు భయపడ..**

సింగపూర్‌కు చెందిన మెయిన్‌హర్ట్ సంస్థ పంపిన నోటీసులపై మన్నె క్రిశాంక్ స్పందించారు. మూసీ కాంట్రాక్టుపై తాను పెట్టిన పోస్ట్‌లను తొలగించే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. నోటీసులు విషయమై కేటీఆర్‌తో చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. సింగపూర్ సంస్థ ఇచ్చిన నోటీసులకు బీఆర్ఎస్ లీగల్ సెల్ సమాధానం ఇస్తుందని తెలిపారు. రూ. 3 వేల కోట్ల కుంభకోణంలో మెయిన్‌హార్ట్‌కు పాకిస్థాన్ రెడ్ వారెంట్ నోటీసులు జారీ చేసింది నిజం కాదా..? ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా నిషేధించింది నిజం కాదా..? అని క్రిశాంక్ నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి, మూసీ కాంట్రాక్టర్ సింగపూర్ కంపెనీ నోటీసులు, పోలీసు కేసులకు తాను భయపడమని క్రిశాంక్ తేల్చిచెప్పారు.

**మన్నే క్రిశాంక్ చేసిన ఆరోపణలు ఇవే..**

రూ.3 వేల కోట్ల కుంభకోణంలో రెడ్‌కార్నర్ నోటీసులు జారీ అయిన ఆ కంపెనీకి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూసీ కాంట్రాక్టు ఇచ్చిందని ఇటీవల మన్నె క్రిశాంక్‌కు ఆరోపణలు చేశారు. పాకిస్తాన్‌లోని కరాచీ న్యాయస్థానం జారీ చేసిన నోటీసులను జతచేశారు. ఈ పోస్టును బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రీ ట్వీట్ చేశారు. కంపెనీకి ఆర్డర్ ఇచ్చే ముందు నిబంధనలు పాటించారో లేదో తెలుపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమపై వస్తున్న ఆరోపణలపై మెయిన్ హార్ట్ సంస్థ బుధవారం స్పందించింది. బీఆర్ఎస్ నేత చేసిన ఆరోపణలను ఖండించింది. పాకిస్థాన్‌లోని క్రిక్ మెరీనా ప్రాజెక్టుకు తాము కన్సల్టెంట్‌గా మాత్రమే వ్యవహరించామని స్పష్టం చేసింది. ఇతర లావాదేవీలతో తమ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని పేరొన్నది. తమపై ప్రచురించిన తప్పుడు వార్తలను వెనకి తీసుకోకపోతే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## ఇద్దరు పిల్లలను చంపి

# తండ్రి ఆత్మహత్య

- కామారెడ్డి జిల్లా నందివాడలో విషాదం
- బావిలో పిల్లలు, తండ్రి మృతదేహాలు లభ్యం
- కుటుంబ కలహాల వల్లే ఈ దారుణానికి పాల్పడినట్లు

చెబుతున్న గ్రామస్తులు

- మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేటలోనూ ఇద్దరు పిల్లలు మృతి
- నీటీ కుంటలో మునిగి ప్రాణాలు కోల్పోయిన అన్నదమ్ములు

**ప్రజాస్వరం, తాడ్వాయి:**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం నందివాడలో విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు పిల్లలను బావిలోకి నెట్టి ఆపై తండ్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాస్‌రెడ్డి (35), అపర్ణ దంపతులకు ఇద్దరు కుమారులు విఘ్నేష్ (6), అనిరుధ్ (4)ఉన్నారు. శనివారం రాత్రి 7.30 గంటలకు దుర్గమ్మ నిమజ్జనానికి పిల్లలను తీసుకుని శ్రీనివాస్‌రెడ్డి వెళ్లారు. రాత్రి 10 గంటలు దాటినా ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య అతడికి ఫోన్ చేసింది. ఎన్నిసార్లు చేసినా లిఫ్ట్ చేయలేదు. అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. ఫిర్యాదు చేయడంతో పోలీసులతో పాటు స్థానికులు పరిసర ప్రాంతాల్లో గాలించారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం గ్రామశివారులోని ఓ వ్యవసాయ బావిలో పిల్లల మృతదేహాలు కనిపించాయి. అప్పటికి తండ్రి శ్రీనివాస్‌రెడ్డి ఆచూకీ తెలియలేదు. ఆయన చెప్పులు, మొబైల్ బావి వద్దే ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. దీంతో పిల్లల మృతదేహాలను బయటకు తీసి బావిలోని నీటిని మోటారు సాయంతో తోడించారు. అనంతరం బావిలోపల శ్రీనివాస్‌రెడ్డి మృతదేహం లభ్యమైంది. తండ్రీకుమారులు మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణమని ఎస్సై తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

**నీటీ కుంటలో మునిగి అన్నదమ్ములు..**

మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం స్ఫూర్తి తండాలో దారుణం చోటు చేసుకుంది. పొలానికి వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు నీటి కుంటలో పడి ప్రాణాలు కోల్పోయారు. సుక్రునాయక్, జ్యోతి దంపతులకు సాయినాయక్ (12), సాకేత్ నాయక (9) అనే ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. తండా సమీపంలోనే ఉన్న వ్యవసాయ పొలం వద్ద ఉన్న మేకు తీసుకొచ్చేందుకు శనివారం సాయంత్రం ఇద్దరు అన్నదమ్ములు కలిసి వెళ్లారు. తిరిగి వస్తుండగా.. ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి పోయారు. చీకటి పడుతున్నా పిల్లలిద్దరూ ఇంటికి రాకపోవడంతో తండ్రి పొలం వద్దకు వెళ్లి వెతికాడు. కనిపించకపోయేసరికి, అనుమానంతో నీటికుంట వద్దకు వెళ్లి చూడగా చెప్పులు కనిపించాయి. నీటిలో దిగి వెతకగా.. అప్పటికే సాయి నాయక్ మృతి చెంది కనిపించాడు. కొనఊపిరితో ఉన్న సాకేత్‌ను జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

# కొండా వర్సెస్ రేవూరి



- వరంగల్ కాంగ్రెస్‌లో వర్గపోరు
- మంత్రి కొండా - ఎమ్మెల్యే రేవూరి వర్గం మధ్య ఫ్లెక్సీ వార్
- రేవూరి వర్గంపై కొండా అనుచరుల దాడి
- అరెస్ట్ చేసిన పోలీసులు
- వెంటనే విడుదల చేయాలని ధర్నాకు దిగిన కొండా వర్గం
- పోలీస్ స్టేషన్ కు వెళ్లి మంత్రి సురేఖ వార్నింగ్

**ప్రజాస్వరం హన్మకొండ:**

అధికారం ఉందన్న అహంతో నాగచైతన్య సమంత విడాకులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి కొండా సురేఖ ఇప్పుడు మరో వివాదంలో చిక్కుకున్నారు. తన వర్గీయులను అరెస్టు చేశారని స్వయంగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి మరి పోలీసులకే వార్నింగ్ ఇచ్చారు. ఆ సమయంలో ఎస్సైని నిలబెట్టి ఆ కుర్చీలో ఆమె కూర్చోవడంతో మరింత వివాదాస్పదంగా మారింది.

**అసలేం జరిగిందంటే..**

వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని ధర్మారంలో మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గీయుల మధ్య ఆదివారం వివాదం నెలకొంది. దసరా పండుగను పురస్కరించుకుని ధర్మారంలో కొండా సురేఖ అనుచరులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో రేవూరి ఫొటో లేకపోవడంతో ఆయన వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఫ్లెక్సీని ధ్వంసం చేశారు. దీంతో కోపోద్రేక్తులైన కొండా సురేఖ అనుచరులు.. రేవూరి వర్గీయులపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిపై రేవూరీ వర్గీయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కొండా సురేఖ వర్గానికి చెందిన ముగ్గుర్ని గీసుకొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసిన ఆ ముగ్గుర్ని విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తూ వరంగల్‌నర్సంపేట ప్రధాన రహదారిపై కొండా వర్గీయులు ధర్నా చేశారు. చివరకు సమస్యను పరిష్కరిస్తామని సీఐ మహేందర్ హామీ ఇవ్వడంతో కొండా అనుచరులు ధర్నాను విరమించుకున్నారు.

తన వర్గీయులైన ముగ్గుర్ని గీసుకొండ పోలీసులు అరెస్టు చేయడంపై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆమె స్వయంగా గీసుకొండ పోలీసు స్టేషన్‌కు వెళ్లారు. అక్కడ ఎస్సై కుర్చీలో కూర్చొని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తన అనుచరులను ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. మంత్రి వచ్చారని తెలియడంతో ఆమె అనుచరులు భారీగా స్టేషన్‌కు తరలివచ్చారు. విషయం సీరియస్ కావడంతో వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా కూడా వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఈసందర్భంగా సీపీపై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి బాధ్యులపై డీఎస్పీ, సీఐ, ఎస్సైని వెంటనే రిలీవ్ చేయాలని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝాను ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ డిమాండ్ చేశారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక

**గంగాధర ప్రతినిధి, ప్రజాస్వరం:**



పాఠశాలల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 17 వరకు జోగులాంబ గద్వాలలో జరుగు అండర్ 14 క్రికెట్ పోటీలకు గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్,కే. అస్లాం ఎంపికైయినట్లు పి,డి బాబు శ్రీనివాస్ ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈనెల 4 తేదీన సిరిసిల్ల జిల్లాలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు పిడి తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయినా అస్లాం ను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు గూడూరి అనిత కుమారి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

# మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్



# రైతు సహకార సంఘం ప్రగతి భేష్

## సెంట్రల్ అమెరికా ప్రతినిధుల బృందం





**శామీర్‌పేట, అక్టోబరు 13(ప్రజా స్వరం) :**

రైతు సహకార సంఘం సాధిస్తున్న ప్రగతి ఎంతో బాగుందని సెంట్రల్ అమెరికా ప్రతినిధుల బృందం కితాబిచ్చారు. ఆదివారం శామీర్‌పేట రైతు సహకార సంఘం కార్యాలయాన్ని, సంఘం చేపడుతున్న అభివృద్ధి కార్యకలాపాలను సెంట్రల్ అమెరికా, బొందూరస్ ప్రాంతాలకు చెందిన దాదాపు 40 మంది ప్రతినిధుల బృందం సందర్శించింది. ఎన్ఏఎఫ్ఎస్‌సీఓబి చైర్మన్ కోదూరు రవీందర్‌రావు, శామీర్‌పేట సహకార సంఘం చైర్మన్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్లు.. అమెరికా ప్రతినిధుల బృందానికి శామీర్‌పేట రైతు సహకార సంఘం చేపడుతున్న అభివృద్ధి పనులు, సాధించిన ప్రగతి పై వివరించారు. రైతు సహకార సంఘం రైతులకు అందజేస్తున్న రుణాలు, రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల, తదితర సౌకర్యాలపై సంఘం చైర్మన్లు ప్రతినిధుల బృందానికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. శామీర్‌పేట రైతు సహకార సంఘం సాధిస్తున్న అభివృద్ధి, ప్రగతి పనులు ఎంతో బాగున్నాయని సెంట్రల్ అమెరికా బృందం కితాబిచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ, డీసీసీబీ జీఎం, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య, డైరక్టర్లు, సీఈఓ, రైతులు పాల్గొన్నారు.



# రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి ఎమ్మెల్యేలకు ఆహ్వానం

**శామీర్‌పేట, అక్టోబర్13 (ప్రజా స్వరం) :**

రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి హాజరుకావాలని ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఆహ్వాన పత్రికను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. మండల కేంద్రం శామీర్ పేటలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఈనెల 15 నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం అధ్యక్షుడు సంతోష్‌గౌడ్ తెలిపారు. అమ్మవారి కళ్యాణానికి ఎమ్మెల్యే మల్లారెడ్డిని ఆహ్వానించారు. అలాగే మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ లకు ఆహ్వాన పత్రికలు అందజేసి కళ్యాణం లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, నవీన్ ముదిరాజ్, గౌడ సంఘం సభ్యులు పవన్ గౌడ్, నరేష్‌గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బాలకృష్ణగౌడ్ పాల్గొన్నారు.



# ఘనంగా దసరా వేడుకలు

**శామీర్‌పేట, అక్టోబర్ 13 (ప్రజా స్వరం) :**

ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాల్లో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉమ్మడి శామీర్ పేట మండలంలోని తూంకుంట మున్సిపాలిటీ, శామీర్ పేట మండలం, మూడుచింతలపల్లి మండలంలో దసరా వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. పలు గ్రామాలలోని ప్రధాన కూడలీలో జెండాలను ఎగరవేసి దసరా వేడకలను నిర్వహించగా మరి కొన్ని గ్రామాలలో ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించి దసరా వేడుకలను చేశారు. శామీర్ పేటలో జంబికి వచ్చిన వారికి ముస్లీ సోదరులు దసర శుభాకాంక్షలు తెలియజేసి అలింగనం చేసుకున్నారు. తూంకుంట, దేవరయాంజాల్ గ్రామాల్లో రావణ దహనం గావించి దసరా వేడుకలను జరుపుకున్నారు. దేవరయంజాల్ లో జరిగిన రావణ దహనానికి పెట్ బషీరాబాద్ ఏసీపీ రాములు పాల్గొన్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# గంగను చేరిన దుర్గమ్మ

**శామీర్‌పేట, అక్టోబర్ 13(ప్రజా స్వరం) :**

దుర్గమాతా అమ్మవార్ల విగ్రహాలను ఘనంగా నిమజ్జనం చేశారు. ఆదివారం ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాలలో దేవి నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటుచేసిన అమ్మవార్ల విగ్రహాలను నిమజ్జనం గావించారు. ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి డీజేలు, కేరళ వాయిద్యాలను ఏర్పాటు చేసి నృత్యాలు చేస్తూ అమ్మవారు విగ్రహాలను ఊరేగించి నిమజ్జనం చేశారు. మహిళలు, యువతులు, చిన్నారులు కోలాటం ఆడుతూ ఊరేగింపు నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేటలో దుర్గ విఘ్నేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహం వద్ద లడ్డును భక్తులు పోటాపోటీగా వేలం పాటలో పాల్గొని శామీర్ పేటకు చెందిన డీబీ వెంకటేష్ రూ. 1 లక్ష 51 వేల కు దక్కించుకున్నాడు. భక్తులు ఆయా గ్రామాల్లోని ఊరేగింపులలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**శామీర్‌పేట పెద్ద చెరువులో నిమజ్జనాలు...**

గత తొమ్మిది రోజులుగా పూజలు చేసిన అమ్మవారు విగ్రహాలను ఘనంగా నిమజ్జనాలు చేశారు. ఉమ్మడి మండలం తో పాటు నగరం శివారు ప్రాంతాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారు విగ్రహాలను తీసుకువచ్చి శామీర్ పేట పెద్ద చెరువులో నిమజ్జనాలు చేశారు.

# ఫ్రెండ్స్ దగ్గరికని వెళ్లి చెరువులో శవమైన వ్యక్తి

**శామీర్‌పేట్, అక్టోబర్ 13(ప్రజా స్వరం) :**

ఫ్రెండ్స్‌ను కలిసి వస్తానని వెళ్లిన వ్యక్తి చెరువులో శవమైన సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేట మండలం తూముకుంటకు చెందిన కతిమిళ్ల శివ కుమార్(30) పని చేసే మహేంద్ర లాజిస్టిక్ కంపెనీకి శుక్రవారం దుర్గాపూజలో పాల్గొనేందుకు వెళ్లాడు. రాత్రి 9 గంటలకు డ్యూటీ ముగించుకుని ఇంటికి వచ్చాడు. రాత్రి 9:30 గంటల సమయంలో ఫ్రెండ్స్‌ని కలవడానికి అని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. మరుసటి రోజు శనివారం ఉదయం 6:30 గంటలకు శివకుమార్ వాహనం (టీఎస్ 08 ఎఫ్ సీ 1883) తూంకుంట చెరువు వద్ద నిలిపి ఉందని, ఆ బైక్ డామేజ్ అయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహకారంతో తూంకుంట చెరువులో వేతకగా శివకుమార్ మృతదేహం లభించింది. పోలీసులు శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

**శామీర్‌పేట, అక్టోబర్ 13 (ప్రజా స్వరం) :**

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం రాయిపూర్ నుంచి ఒక డీసీఎం వాహనం లోడుతో కరీంనగర్ వెళ్లి అక్కడ లోడ్ ఖాళీ చేసి తిరిగి బయలు దేరింది. శుక్రవారం సుమారు 5 గంటలకు మజిద్‌పూర్ చేరుకున్నారు. మజిద్‌పూర్‌లోని ఐచర్ పెట్రోల్ పంప్ సమీపంలో ఒక పంక్చర్ షాప్ వద్ద డీసీఎం వాహనాన్ని ఆపి క్లీనర్‌గా పనిచేస్తున్న ఆదిల్ (28) వాహనంపై స్టెపినీ కోసం ఎక్కాడు. పైన ఉన్న విద్యుత్ వైర్లను గమనించకపోవడంతో ఆదిల్‌కు తగిలాయి. విద్యుత్ షాక్‌కు గురై వాహనంలో పడిపోయాడు. వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దిక్కున్నచోట చెప్పుకోండి..

పండుగ పూట గ్రామస్థులపై పంచాయతీ కార్యదర్శి ఆగ్రహం
వీధి లైట్లు వెలగడం లేదని ఫిర్యాదు చేయడమే పాపం
నాయకులతో ఒత్తిడి తెచ్చే ప్రయత్నం
జంకకపోవడంతో సిబ్బందితో తిట్ల పురాణం
అధ్వానంగా హరితహారం.. డంపింగ్‌యార్డు నిర్వహణ
విచారణ జరిపితే సంచలన విషయాలు బయటకొస్తాయని ఆరోపణ





**ప్రజాస్వరం, అందోలు :**

పండుగపూట ఓ పంచాయతీ కార్యదర్శి గ్రామస్థులపై ఆగ్రహోద్రుడయ్యాడు. తమ వీధిలో లైట్లు వెలగడం లేదని ఫిర్యాదు చేయడమే వారు చేసిన పాపం. రెండ్రోజులుగా వార్డు వాసులు, మాజీ వార్డు మెంబర్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఉన్నతాధికారులకు విన్నవించడంతో ఆగ్రహానికి గురైన పంచాయతీ కార్యదర్శి సమస్యను పరిష్కరించాల్సిందిపోయి ప్రజల మీదనే ఫైర్ అయ్యారు. సంగారెడ్డి జిల్లా అందోలు మండలంలోని పలు గ్రామాల్లో వీధి లైట్లు వెలగకపోవడంతో పండుగ రోజు కూడా అంధకారం నెలకొంది. ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. మండలంలోనే పెద్ద గ్రామమైన డాకూరులో దసరా పండుగరోజు పలు వీధుల్లో లైట్లు వెలగలేదు. బతుకమ్మ పండుగ రోజు హైమాస్టు లైట్లకు బదులుగా ఎక్కువ కరెంటును వినియోగించే పాతకాలం నాటి పెన్సిల్ లైట్లను ఏర్పాటు చేయడంతో కంట్రోల్ స్విచ్ పాడైంది. దీంతో గ్రామంలోని 7వ వార్డు పరిధిలో లైట్లు వెలగలేదు. అదే వీధిలో దుర్గా మండపం ఏర్పాటు చేయడంతో పూజలు నిర్వహిస్తున్నారు. ప్రజలు దర్శనానికి పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ముందు రోజు భారీ వర్షం పడడంతో లైట్లు లేక వృద్ధులు ఇబ్బంది పడుతుండడంతో వార్డు ప్రజలు ఓకరోజు ముందు నుంచే పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేసినా పట్టించుకోలేదు. గతంలో పండుగపూట గొడవలు జరిగిన చరిత్ర ఉండడంతో వార్డు సభ్యులు భయంతో లైట్లు వేయాలని పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేయడానికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తలేదు. మాజీ వార్డు సభ్యులు సైతం ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో ఓ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉన్నతాధికారులకు వాట్సాప్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహించిన పంచాయతీ కార్యదర్శి 'నాపైనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తారా? మీరెవరికి చెప్పుకున్నా నాకు భయం లేదు. ఏం చేసుకుంటారో చేసుకోండని' కొందరు గ్రామస్థులకు ఫోన్‌చేసి ఆగ్రహం వ్యక్తం చేశాడు. తనకు అనుకూలంగా ఉండే లోకల్ లీడర్లతో యువజనం సంఘం సభ్యులపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేశారు. వారు భయపడకపోవడంతో పంచాయతీ సిబ్బందిని ఆదివారం ఉదయం వార్డుకు పంపించి తిట్టించారు. 'ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తారా.. మీ వీధిలో ఎప్పటికీ లైట్లు వేయం.. దిక్కున్నచోట చెప్పుకోండని' లైట్లు వేసే సదరు ఉద్యోగి దురుసుగా మాట్లాడారని వార్డు వాసులు వాపోయారు. వీధి లైట్లు రావడం లేదని ఫిర్యాదు చేస్తే భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు వాపోయారు. ఇలా చేస్తే గ్రామంలో సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఇదే కార్యదర్శి గతంలో గ్రామసభలు నిర్వహించకుండానే నిర్వహించినట్లు వార్డు సభ్యులతో సంతకాలు చేయించుకునేవాడని ఆరోపణలున్నాయి. గ్రామంలో హరితహారం మొక్కల పెంపకం కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని, గత రెండేళ్లలో నాటిన ఒక్క మొక్క కూడా బతకలేదని ఆరోపణలున్నాయి. డంపింగ్‌యార్డు నిర్వహణ కూడా అధ్వానంగా ఉందని, లక్షలు ఖర్చు చేసి నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్‌ను ఒక్కరోజు కూడా వాడలేదని ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపడితే అన్ని విషయాలు బయటకు వస్తాయని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



MOVIE TIME
ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
14.10.2024
సోమవారం
www.prajaswaramdaily.com




## హీరోయిన్‌తో నారా రోహిత్

# ఎంగేజ్‌మెంట్

తెలుగు హీరో నారా రోహిత్ కొత్త జీవితంలోకి అడుగుపెట్టేశాడు. హైదరాబాద్‌లోని నోవాటెల్‌లో గ్రాండ్‌గా నిశ్చితార్థం జరిగింది. ఉదయం 10:45 గంటలకు శిరీష(సిరి) వేలికి ఉంగరం తొడిగేశాడు. ఈ వేడుకకు సీఎం చంద్రబాబు దంపతులతో పాటు నారా, నందమూరి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. 2019లో 'బాణం' సినిమాతో నారా రోహిత్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. 'సోలో' మూవీతో హిట్ కొట్టిన తర్వాత వరస 2018 వరకు సినిమాలు చేస్తూ వచ్చాడు. ఆ తర్వాత దాదాపు ఆరేళ్ల పాటు గ్యాప్ తీసుకుని ఈ ఏడాది మళ్లీ 'ప్రతినిధి 2' అనే మూవీతో వచ్చాడు. కానీ ఇది బాక్సాఫీస్ దగ్గర ఘోరంగా ఫెయిలైంది. కానీ ఇందులో నటించిన హీరోయిన్ సిరి లెల్లా మాత్రం ఇతడికి లైఫ్ పార్ట్‌నర్ అయిపోయింది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు.. నారా రోహిత్‌కి పెదనాన్న అవుతారు. రోహిత్ ప్రస్తుత వయసు 40 ఏళ్లు. కొన్నాళ్ల క్రితం ఇంట్లో పెళ్లి గురించి టాపిక్ రావడంతో సిరిని ప్రేమిస్తున్న విషయం చెప్పాడట. అలా పెద్దలు మాట్లాడుకుని మొత్తానికి నిశ్చితార్థం నిశ్చయించారట. డిసెంబరు 15న పెళ్లి జరగనున్నట్లు క్లారిటీ ఇచ్చేశారు.

## దసరా స్పెషల్.. రూ.500 కోట్ల వసూల్లు




ఎన్టీఆర్ 'దేవర' రూ.500 కోట్ల కలెక్షన్ సొంతం చేసుకుంది. సెప్టెంబరు 27న పాన్ ఇండియా స్థాయిలో రిలీజైన ఈ చిత్రానికి తొలుత మిక్స్‌డ్ టాక్ వచ్చింది. తెలుగు ప్రేక్షకులే చాలామంది మూవీ నచ్చలేదని అన్నారు. కానీ రోజురోజుకు కుదురుకుని.. 16 రోజుల్లో ఇప్పుడు రూ.500 కోట్ల వసూళ్లు మార్క్ దాటేసింది. ఈ మేరకు నిర్మాతలు అధికారిక ప్రకటన చేశారు.'ఆర్ఆర్ఆర్' తర్వాత ఎన్టీఆర్ చేసిన సినిమా ఇది. 'ఆచార్య' లాంటి డిజాస్టర్ తర్వాత కొరటాల చేసిన సినిమా కావడంతో తొలుత చాలామంది 'దేవర'పై సందేహపడ్డారు. కానీ ఎన్టీఆర్ యాక్టింగ్, అనిరుధ్ పాటలు, బీజీఎం మూవీకి వెన్నముకగా నిలిచాయి. హిట్టా ఫ్లాప్ అనే సంగతి పక్కనబెడితే రూ.500 కోట్ల వసూళ్లు వచ్చాయంటే విశేషమనే చెప్పాలి. 'దేవర' రెండో భాగానికి సంబంధించిన వర్క్ త్వరలో ప్రారంభమవుతుంది. ప్రస్తుతం ఎన్టీఆర్.. 'వార్ 2' అనే హిందీ సినిమా చేస్తున్నాడు. మరో రెండు నెలలో ప్రశాంత్ నీల్ తీయబోయే మూవీ షూటింగ్‌కి హాజరవుతాడు. ఈ రెండు పూర్తయిన తర్వాతే 'దేవర 2' ఉండే అవకాశముంది.

## రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్'

# రిలీజ్ డేట్ ఫిక్స్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఫ్యాన్స్‌తో పాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో గేమ్‌ఛేంజర్ ఒకటి. టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ , తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో ఈ సినిమా రానుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మొదట ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా విడుదల చేద్దామనుకున్నారు మేకర్స్. అయితే డిసెంబర్‌లో పుష్ప సినిమా ఉండడం.. మరో వైపు క్రిస్మస్ కంటే సంక్రాంతి బెటర్ అని చిత్రబృందం భావించడంతో ఈ చిత్రం క్రిస్మస్ నుంచి సంక్రాంతికి రాబోతున్నట్లు ప్రకటించింది. అయితే సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర రానున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాను గేమ్ ఛేంజర్ కోసం వాయిదా వేసుకున్నారు. దీనిపై నిర్మాత దిల్ రాజు కూడా వీడియో రూపంలో అధికారిక ప్రకటన ఇచ్చాడు.






## దీపావళికి బాలయ్య 'ఎన్‌బీకే 109' టైటిల్ టీజర్

టాలీవుడ్ సీనియర్ హీరో బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఎన్‌బీకే 109. వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. దసరా కానుకగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్.ఈ సినిమా టైటిల్ టీజర్‌ను దీపావళి కానుకగా.. విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అలాగే ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్‌తో పాటు కన్నడ నటుడు రిషి విలన్ పాత్రల్లో నటించబోతున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. ఊర్వశి రౌటేలా పోలీసాఫీసర్‌గా కనిపించబోతుంది. చాందినీ చౌదరి కీలక పాత్ర పోషిస్తోంది.



## నచ్చితే చేయండి.. లేకపోతే లేదు.

తాను షేర్ చేసిన ఓ వీడియోకు వస్తోన్న విమర్శలపై నటి అనన్య నాగళ్ల స్పందించారు. ఎందుకింత నెగటివిటీ అంటూ తన అసహనాన్ని వ్యక్తంచేశారు. 'ప్లాస్టిక్ వాడకం తగ్గించమని ఇటీవల నేనొక వీడియో షేర్ చేశా. దాన్ని కొందరు తప్పుబట్టారు. విమర్శలు చేశారు. చిన్న విషయం చెప్పా. నచ్చితే చేయండి.. లేకపోతే లేదు. ఎందుకింత నెగటివిటీ?'' అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది. సోషల్‌మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండే అనన్య.. ఇటీవల ఓ వీడియో షేర్ చేశారు. ఇందులో ఆమె స్ట్రా సాయం లేకుండా కొబ్బరిబొండాం నీళ్లు తాగుతూ కనిపించారు. 'సాధారణంగా నేను స్టీల్ స్ట్రా వెంట తెచ్చుకుంటాను. అది లేకపోతే ఈ విధంగా కొబ్బరినీళ్లు తాగుతా. ప్లాస్టిక్ వాడకాన్ని కాస్త తగ్గిద్దాం. చిన్న చిన్న పనులే పెద్ద మార్పులకు శ్రీకారం చుడతాయి' అని రాసుకొచ్చారు. దీనిని చూసిన పలువురు నెటిజన్లు ఆమె అభిప్రాయాన్ని తప్పుబట్టారు. 'మీ పక్కన ఉన్న ఆవిడకు ముందు చెప్పండి. ఆమె స్ట్రాతో తాగుతున్నారు' అని కామెంట్స్ చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999